క్లుప్తంగా

నేడు రేషన్ డీలర్ల మండలస్థాయి సమావేశం

పాలకోడేరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు రేషన్ డీలర్ల మండల స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ శేషయ్య నాయుడు తెలిపారు. ఎవరికైనా కాటాలు, ఈ పోస్ మిషన్లు మరమ్మతులు ఉంటే కార్యాలయానికి తెచ్చుకుని బాగు చేయించుకోవాలని కోరారు.

14 మంది వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు

కాళ్ల: మండలంలోని కాళ్లకూరుకు చెందిన 14 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఈమేరకు రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థను దారుణంగా అవమానించిన ప్రతిపక్షాలకు బుద్ధిచెప్పేందుకే తాము రాజీనామాలు చేసినట్లు చెప్పారు. ఇకపై వైఎస్సార్ సీపీకి విజయానికి కృషి చేస్తామని, ఉండి ఎమ్మెల్యేగా పీవీఎల్ నరసింహరాజును, ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

పూర్తిస్థాయిలో మలేరియాను నిర్మూలిద్దాం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వైద్యాధికారులు

ఉండి: మలేరియాను పూర్తిస్థాయిలో తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్యాధికారులు పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ బీ సాయిచంద్ర ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వైద్యాధికారులు డాక్టర్ డీ మహేశ్వరరావు, జిల్లా సహాయ మలేరియా అధికారి పీ శ్రీనివాసరాజు, కే భాస్కరరావు మాట్లాడుతూ మలేరియా వ్యాధి ఆడ అనాఫిల్ దోమద్వారా సంక్రమిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించడం ద్వారా దోమల నివారణ సాధ్యమన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి ఆర్ కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న వాసవిక్లబ్ సభ్యులు

భీమవరం: భీమవరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఆర్య వైశ్యవర్తక సంఘ భవనంలో పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా క్లబ్ రీజియన్ చైర్మన్ చక్కా శ్రీనివాసరావు మాట్లాడుతూ వాసవి క్లబ్ చేపడుతున్న సేవాకార్యక్రమాలు అభినందనీయమన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మజ్జిగ, మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పూసరపు నాగవెంకట సత్యనారాయణ గుప్తా, రాచపూడి వెంకటశ్రీను, వోలేటి శ్రీనివాస్ గుప్తా, చక్కా పద్మజ, సాంబ, అత్యం నాగేశ్వరరావు, నేరెళ్ల కోటేశ్వరరావు, పుల్లిపూడి సుబ్బరావు, మడిపల్లి శ్రీనివాసరావు, జువ్వల కృష్ణ మూర్తి, చక్కా వెంకటరత్నం, కొత్త ప్రసాద్, సలాది మోహనరావు, కొప్పర్రు శ్రీను, ఉప్పల మూర్తి, అల్లు శ్రీనివాసులు పాల్గొన్నారు.

కూటమి పార్టీలు దుకాణాలు మూసేయడం ఖాయం

భీమవరం: కూటమి పార్టీలు దుకాణాలు మూసేయడం ఖాయమని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు తెలిపారు. గురువారం భీమవరంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా చిత్తుగా ఓడించి చంద్రబాబును ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్యాకేజీస్టార్‌ల మాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు డివి రమణ, వెంకటేశ్వరరావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

తనిఖీలు ముమ్మరం

నరసాపురం రూరల్ : ఎన్నికల్లో డబ్బు పంపిణీకి చెక్ పెట్టేందుకు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. దీంతో నరసాపురం నియోజకవర్గంలోకి అడుగు పెట్టాలంటే జాతీయ రహదారిపై మొగల్తూరు మండలం కాళీపట్నం, పాలకొల్లు రోడ్డులో ఇసుకర్యాంపు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను దాటాల్సి ఉంది. గురువారం టీం లీడర్ ఈవోపీఆర్డీ ఆంజనేయశర్మ నేతృత్వంలో స్టేటిక్ సర్వైలెన్స్ టీం లో ముగ్గురు పోలీసు సిబ్బంది విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ టీంలతో పాటు, ఫ్లయిగ్ స్క్వాడ్ లతో నిరంతరం వీడియో కెమెరాల సమక్షంలో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామని వివరించారు.

ఉండిలో రహదారులకు మహర్దశ

ఆకివీడు: ఉండి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రహదారులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మహర్దశ కలిగింది. గత టీడీపీ పాలనలో పలు రహదారులు గోతులమయంగా మారాయి. వర్షాలు వస్తే చిన్నపాటి చెరువులుగానూ, బురదమయంతో నిండి ఉండేవి. వాహనదారులు, పాదచారులు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బంది పడేవారు. గతంలో నియోజకవర్గంలో పరిపాలన చేసిన టీడీపీ ఎమ్మెల్యేలు రహదారుల అభివృద్ధిని పట్టించుకోలేదు. దీంతో పలు గ్రామాల్ని అనుసంధానం చేసే రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. జాతీయరహదారి కూడా అధ్వానంగా తయారైంది. కనీస మరమ్మతులు లేక తరచూ వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. రహదారుల అభివృద్ధికి ప్రస్తుత ఎమ్మెల్యే, ఎంపీ ఏ విధమైన కృషి చేయలేదు. దీంతో రహదారుల పరిస్థితి దారుణంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రజలు, వాహనచోదకుల సమస్యల్ని గుర్తించిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నరసింహరాజు నిధుల కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.140 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలోని పలు రహదారుల్ని అభివృద్ధి పరిచారు. కాళ్ల మండలంలోని కలవపూడి-గణపవరం రహదారిని జువ్వలపాలెం వరకూ 7 కిలోమీటర్లు, అయిభీవరం నుంచి గుమ్ములూరు వరకూ 6 కిలోమీటర్లు విస్తరణ చేసి అభివృద్ధి చేశారు. గుమ్ములూరు నుంచి పెదకాపవరం వరకూ మూడున్నర కిలోమీటర్లు రహదారిని పునర్నిర్మించారు. కొల్లేరు-భీమవరం రోడ్డు ఏడు కిలోమీటర్లు, గంటలరాయుడు పేట నుంచి పాములపర్రు వరకూ 7 కిలోమీటర్లు, సిద్ధాపురం నుంచి ఆకివీడు రైల్వే గేటు వరకూ 6 కిలోమీటర్లు, పాదువ్వ రోడ్డు రెండున్నర కిలోమీటర్లు, చినమిల్లిపాడు నుంచి మాలవానితిప్ప రోడ్డు రెండున్నర కిలోమీటర్లు, ఉండి సెంటర్ నుంచి చిలుకూరు-గరగపర్రు రోడ్డు పునర్నిర్మించారు. వాంద్రం రోడ్డు జక్కరం నుంచి బొండాడ లంక వరకూ 4 కిలోమీటర్లు, గొల్లలకోడేరు - నాడూరు రోడ్డు మూడున్నర కిలోమీటర్లు, భీమవరం - పిప్పర రోడ్డులో యండగండి నుంచి సాగుపాడు వరకూ మూడు కిలోమీటర్లు, బొండాడ లంక నుంచి ఆనందపురం వరకు మూడు కిలోమీటర్లు, గొల్లలకోడేరు - నాడూరు వేండ్ర రైల్వే గేటు వరకు రెండు కిలోమీటర్లు, భీమవరం - యండగండి రోడ్డు 8 కిలోమీటర్లు, ఆకివీడులోని వైఎస్సార్ సెంటర్, కుప్పనపూడి, అజ్జమూరు గ్రామాల్లో శాశ్వత సీసీ రోడ్లు నిర్మాణాలు విజయవంతంగా పూర్తి అయ్యాయి. పలు గ్రామాల్లో ఆర్అండ్‌బీ రహదారుల అభివృద్ధి పనులు కొన్ని ప్రస్తుతం జరుగుతున్నాయి.



పాలకోడేరు మండలంలో భీమవరం-తాడేపల్లిగూడెం రోడ్డులో అభివృద్ధి చేసిన గొల్లలకోడేరు రోడ్డు



ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని సిద్ధాపురం రోడ్డులో స్థానిక వైఎస్సార్ సెంటర్ వద్ద నిర్మించిన సీసీ రోడ్డు



ఆకివీడు-పెదకాపవరం రోడ్డు



వేండ్ర-గొల్లలకోడేరు రోడ్డు



కలవపూడి-జువ్వలపాలెం రోడ్డు



అభివృద్ధి చేస్తున్న మహాదేవపట్నం రోడ్డు

సంక్షేమ సారథి వైఎస్ జగన్



పీవీఎల్‌కు వీరతిలకం దిద్దేందుకు పోటీపడుతున్న మహిళలు



ర్యాలీగా వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న పీవీఎల్

- వైఎస్సార్ సీపీ ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్
- పలు గ్రామాల్లో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం

ఆకివీడు: పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కురుపాక, సిద్ధాపురం, నందమిల్లిపాడు, కాళింగగూడెం, చినమిల్లిపాడు, కొత్తచెరువు, రాజులపేట, కోళ్లపర్రు, అప్పారావుపేట, దండగర్ర, రామయ్యగూడెం, మహాలక్ష్మీపురం, చినకాపవరం, గుమ్ములూరు, తరటావ గ్రామాల్లో ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా పీవీఎల్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టారు. పలు చోట్ల ఆయన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు ఆలయాలు, చర్చిల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ మీకు మంచి జరిగితేనే ఓటు వేయండని ధైర్యంగా అడిగిన దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్ అని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగించిన వైఎస్ జగన్‌ను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబు మాయమాటల్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నియోజకవర్గంలో పోటీ చేస్తున్న వ్యక్తుల్ని కూడా ప్రజలు నమ్మే స్థితిలోలేరని చెప్పారు. టీడీపీ కూటమికి డిపాజిట్లు దక్కే అవకాశాలే లేవని పీవీఎల్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పళ్లెం అరుణకుమారి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్‌బీబీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, పట్టణ, మండల కమిటీ అధ్యక్షుడు అంబటి రమేష్, అన్యెం కృష్ణ, కార్పొరేషన్ డైరెక్టర్ తంగి పుష్కరరావు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, సర్పంచ్‌లు చిగురుపాటి చిట్టిబాబు, గురువెల్లి అన్నపూర్ణ, ఎస్.రామరాజు, కూనపరాజు ప్రసాదరాజు, నాతిరెడ్డి ఆదిలక్ష్మి, జూపల్లి సౌజన్య, నగర పంచాయతీ వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, అల్లూరి తమ్మిరాజు, ఎస్కే.హుస్సేన్, మోరా శ్రీనివాసరెడ్డి, ఎండీ.జక్కీ, పులవర్తి లక్ష్మణబాబు, గుర్రం శ్రీహరి, గ్రామాల పార్టీ అధ్యక్షులు ఇందుకూరి నారాయణరాజు, ఇంటి ప్రేమానందం, చిక్కాల చిన్నా తదితరులు పాల్గొన్నారు.

చివరి రోజు 10 నామినేషన్లు

ఉండి: సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. చివరిరోజు గురువారం 10 నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ రెబల్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు(కలవపూడి శివ) ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా తన నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజు తరపున వేగేశ్న సత్యనారాయణరాజు, టీడీపీ అభ్యర్థిగా కనుమూరు భరత్ తరపున మంతెన కోదండరామరాజు, భారత చైతన్య యువజన పార్టీ అభ్యరిగా గుడిగంటి వెంకటేశ్వరరావు, నేషనలిస్టు జనశక్తి అభ్యర్థిగా కడియం సూరిబాబు, నీతీ నిజాయితీ పార్టీ అభ్యర్థిగా పెన్మెత్స శివరామరాజు, స్వతంత్ర అభ్యర్థులుగా గుండే నగేష్‌బాబు, గాజుల శివ, కూనపరాజు వెంకటకృష్ణంరాజు, దండు సతీష్‌రాజు నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగిన నామినేషన్ల ప్రక్రియలో 21 మంది అభ్యర్థుల నుంచి 38 నామినేషన్లు తమకు అందినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య తెలిపారు.

ఉండిలో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం



ఉండిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఉండి: ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు అన్నారు. ఉండి పడవలరేవు, సీతారాంపేట, రామానంద నగర్‌లో గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ఉండి ఎమ్మెల్యేగా పీవీఎల్ నరసింహరాజును, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. సంక్షేమ పథకాల లబ్ధి పొందిన ప్రజలు తమ ఓట్లు ఫ్యాన్ గుర్తుకే అని, తమకు మేలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుని రుణం తీర్చుకుంటామని చెబుతుండడం సంతోషంగా ఉందని పార్టీ నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్ వర్మ, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, జిల్లా గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడు కరిమెరక చంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, జేసీఎస్ ఇన్‌చార్జి గలావిల్లి ధనుంజయ, ఎంపీటీసీ గిరడ రమణశ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు కరిమెరక మల్లిఖార్జున, బ్యాంక్ డైరెక్టర్ కరిమెరక శివనాగరాజు, బడుగు బాలాజీ,రెడ్డి దుర్గారావు, గేద్దా రవి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు గెద్దా భోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఈఓ అరుణ్ కుమార్

కాళ్ల: కాళ్లకూరు గ్రామంలో వేంచేసియున్న స్వయంభూః శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ సన్నిధిలో గురువారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ఈఓ అరుణ్‌కుమార్ ప్రారంభించారు. వేసవిలో భక్తులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, అర్చకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్ వద్ద..

భీమవరం (ప్రకాశంచౌక్): దాతల సహకారంతో పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా భీమవరం జంక్షన్ రైల్వే వస్టేషన్‌లో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీ దాతల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్టేషన్ సుపరింటెండెంట్ కే చక్రవర్తి ప్రారంభించారు. చక్రవర్తి మాట్లాడుతూ దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్లో హౌసింగ్ బోర్డు కాలనీ దాతల సౌజన్యంతో నెలరోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మజ్జిగ, మంచినీరు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ పార్శిల్ ఆఫీసర్ వెంకటేష్, కంతేటి వెంకటరాజు, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు నరహరిశెట్టి కృష్ణ, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు..

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం అర్బన్: మండలంలోని తాడేరు, పెదగరువు విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో శుక్రవారం 11 కేవీ లైన్లపై చెట్లు, కొమ్మలు తొలగించుట, వార్షిక మరమ్మతుల కారణంగా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్‌ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తాడేరు, యమునాపల్లి, కొర్రపాడు, బేతపూడి, కరుకువాడ, తుందుర్రు, జొన్నలగరువు, జీవీఐటీ కళాశాల, వీరవాసరం మండలంలోని దూసనపూడి, మత్స్యపురి పాలెం, కమతాలపల్లి, బాలేపల్లి గ్రామాలతో పాటు తుందుర్రు గోదావరి మెగా ఆక్వా ఫుడ్ పార్కు పరిసర ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

2 నుంచి శ్రీవారి కల్యాణ బ్రహ్మోత్సవాలు

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి మందిరంలో 13వ వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలను మే 2 నుంచి 9 తేదీ వరకు జరగనున్నాయని మందిర అధ్యక్ష, కార్యదర్శులు కంతేటి వెంకటరాజు, కుక్కల బాల తెలిపారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ చార్యులు ఆధ్వర్యంలో కల్యాణ బ్రహ్మోత్సవాల పందిర రాటను సుమూర్తన వేసి బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జనపాటి మధు, గొన్నాబత్తుల మల్లేశ్వరరావు, కడలి వెంకటేశ్వరరావు, అల్లూరి బంగార్రాజు, తాడికొండ కోటేశ్వరరావు గుప్తా, ఆరేటీ కృష్ణ మూర్తి, ఉద్దగిరి వెంకటేశ్వరావు, కడలి ఫణి, చెరుకువాడ రంగసాయి, నరహరిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

భీమవరం అర్బన్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మలేరియా వ్యాధి పట్ల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గొల్లవానితిప్ప పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఎ. అరుణకుమారి అన్నారు. భీమవరం మండలంలోని కొమరాడ, అనాకోడేరు, గొల్లవానితిప్ప గ్రామాల్లో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని డాక్టర్ ఎ. అరుణకుమారి మాట్లాడుతూ దోమలు ఇంట్లోకి రాకుండా మెయిన్ డోర్లు, కిటికీలకు మెస్‌లు ఏర్పాటు చేయాలన్నారు. దోమలు ప్రబలకుండా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో కె. అప్పారావు, ఎమ్‌పీహెచ్‌ఎస్ జి. శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గొల్లవానితిప్పలో మలేరియా వ్యాధిపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



పాలకోడేరులో నిర్వహిస్తున్న ర్యాలీ

దోమల వ్యాప్తిని అరికట్టాలి

పాలకోడేరు: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని పాలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సీహెచ్ రంగమనాయుడు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం పాలకోడేరులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రంగమనాయుడు మాట్లాడుతూ పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కుండ పెంకులు, టైర్లు లాంటివి లేకుండా చూసుకోవాలని సూచించారు. దోమల తెరలను వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణ నిరంజని, సీహెచ్‌ఓ, హెల్త్ అసిస్టెంట్లు, హెచ్‌వీ, ఏఎన్‌ఎంలు, ఫార్మసిస్టులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు

భీమవరం: వేసవికాలం సెలవుల్లో విద్యార్థుల కోసం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాన్ని మే 2వ ప్రారంభిస్తున్నట్లు కన్వీనర్ చెరుకువాడ రంగసాయి చెప్పారు. పట్టణంలోని పొట్టిశ్రీరాములు గరల్స్‌హైస్కూల్లో విద్యార్థుల కోసం స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు భాష, చదరంగం, చిత్రలేఖనం తదితర అంశాలపై ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు ఉచితంగా శిక్షణ ఇస్తారన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించి నెలరోజులపాటు నిర్వహించే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రంగసాయి కోరారు.

క్యాంపస్ సెలక్షన్‌లో డీఎన్నార్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న డీఎన్నార్ కళాశాల ప్రతినిధులు

భీమవరం: భీమవరం డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్‌లో 8 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యానారాయణరాజు(బాబు) చెప్పారు. గురువారం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. బెంగుళూరుకు చెందిన టెక్నాలజిక్స్ గోబల్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ వర్చ్యువల్‌లో సెలక్షన్స్ నిర్వహించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కార్యదర్శి కొత్తపల్లి శివరామరాజు, ప్రిన్సిపాల్ ఎం అంజన్ కుమార్, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ సీహెచ్ రాంకిషోర్, వైస్ ప్రిన్సిపాల్ బీవీఎస్ వర్మ తదదితరులు అభినందించారు.

నూకాలమ్మ అమ్మవారి వెండిచీరకు విరాళం



వెండి చీరకు విరాళం అందజేస్తున్న దాతలు

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం 33వ వార్డు నూకాలమ్మ అమ్మవారికి వెండి చీర తయారు చేయుటకు భీమవరం పట్టణం 29వ వార్డు, బీసీ కాలనీకి చెందిన రెల్లి మావుళ్ళు- దేవి దంపతులు గురువారం 115 గ్రాముల వెండిని ఆలయ కమిటీ వారికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహా సభ్యులు మెట్టా మురళీ కృష్ణ, కోశాదికారి తాళ్ళపూడి పరమేశ్వరరావు, వై.అప్పలనాయుడు, కరణం పోలినాయుడు పాల్గొన్నారు.